తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
గురువారం
09 మే 2024
Follow :



# బిజెపిని ఓడించడం ప్రస్తుతం కార్మికవర్గ తక్షణ కర్తవ్యం

**● పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం సదస్సులో సిఐటియు అధ్యక్షులు చుక్కా రాములు ● ఘనంగా మే డే వారోత్సవాలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కాప్రా, మే08 (జనంసాక్షి)** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 138వ మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా "పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాముల ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. ఈ సందర్భంగా 138 సంవత్సరాల క్రితం కార్మికుల ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న, పనిగంటల దినం మేడే అన్నారు. ఇది 1917వ సంవత్సరంలో రష్యాలో కార్మిక వర్గ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పడింది. ఆ తర్వాత ప్రపంచంలో అనేక దేశాలు మే డే ను, తప్పని పరిస్థితులలో అన్ని పెట్టుబడిదారీ దేశాలు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, మే డే ను నిర్వహిస్తున్నారన్నారు. 1991వ సంవత్సరం తర్వాత నూతన సరళీకరణ ఆర్థిక విధానాల పీవీ నరసింహారావు ప్రభుత్వం ప్రవేశ పెట్టడం తో పెట్టుబడిదారీ వర్గానికి లాభాలు చేకూర్చేందుకు సంస్కరణలు చేపట్టి, కార్మికులు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. దేశాన్ని పదేళ్లు పాలించిన బీజేపీ,



ప్రజలపై పెను భారం మోపిందన్నారు. బడా కార్పొరేట్లకు వరాలు ఇచ్చిందని, మత విధ్వేషాలు రెచ్చగోట్టిందని అన్నారు. 2014లో అధికా రంలోకి వచ్చే ముందు నరేంద్ర మోదీ నల్ల ధనాన్ని 100 వంద రోజుల్లో తెచ్చి, దేశ ప్రజల ఖాతాల్లో రూ.15లక్షల చొప్పున జమ చేస్తామని ప్రకటించారని, పదేళ్లు గడుస్తున్నా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి పెను భారాలతో, పేద మధ్యతరగతి ప్రజల, కార్మికుల నడ్డి విరిచారన్నారు. అంబానీ, అధాని వంటి కార్పొరేట్ శక్తుల ఆదాయం పెంచే విధంగా, లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతులను పొట్టన పెట్టుకున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారని, పెట్టుబడి దారులకు ఉడిగం చేస్తున్నారని




మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్‌లకు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడాల న్నారు.. ఈసారి కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, కార్మికకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అందుకే కార్మిక వర్గము ఆలోచించి, కార్మిక వ్యతిరేకిగా ఉన్న బిజెపి ప్రభుత్వానికి, పార్లమెంట్ ఎన్నికలలో తగ్గిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

**మా పోరాటం కార్పోరేట్ మతోన్మాదుల మీదే : జె.చంద్రశేఖర్**

కార్మిక, కర్షకుల ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న ప్రధాని మోదీని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గద్దె దించాలని, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికుల హక్కులను కేంద్రం తుంగలోకి తొక్కిందన్నారు. కార్మిక కోడ్లను తీసుకువచ్చి యాజమాన్యాలకు కేంద్రం వత్తాసు పలికి, కార్మికు హక్కులను అణిచివేసిందన్నారు. మన పోరాటం కార్పొరేట్, మతోన్మాద శక్తుల మీదనేనన్నారు. అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తున్న మోదీ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదన్నారు. అనంతరం మేడే ఆటల పోటీలలో విజయం సాధించిన క్రీడా విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో చిన్మయాస్ ఛైర్మెన్ రోషి రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బివి.సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు నాయకులు జె.వెంకటేష్,పి.శ్రీనివాస్, టి.నరసింహ, ఆదాం, పాషా, సంతోష్, గణేష్, ఆర్.శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మైనారిటీ, బడుగు బలహీనవర్గాలకు అండ

**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్**

**గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**శేరిలింగంపల్లి, మే 08 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈసారి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు ఉందని, తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ గెలవబోతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ ధీమాను వ్యక్తంచేశారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి ఇంచార్జ్ వాలిదాసు ప్రచార కార్యక్రమం కొనసాగించారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు నాయక్, దరుగుపల్లి అనిల్ నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్




కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్టీఆర్ నగర్, బసవతారకం నగర్, కేశవ నగర్, గౌలిదొడ్డి తదితర ప్రాంతాలనుండి మల్లేష్, వినోద్, రంగయ్య, తార్యా నాయక్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విపక్షాలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ, పేద బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండడంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీపట్ల ఉన్న అభిమానంతోనే ప్రజలు ఓటువేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పగ్గాలు అందించడం జరిగిందని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గాన్ని హస్తగతం చేసుకునేలా ప్రతి కార్యకర్త సైనికుడై పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అయినా... కేంద్రంలోనైనా పేద ప్రజల పక్షం వహించేది కేవలం కాంగ్రెస్ పార్టీ నేనని, కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే నిమ్న వర్గాల అభ్యున్నతిని కోరుకున్నట్టేనని ఆయన తెలిపారు. గత ఐదు నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించిందని, దేశం కూడా ఇలాగే ముందుకు సాగాలంటే రాష్ట్రంలోని 17 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకునేలా ఓటర్లు ఆశీర్వదించాలని జగదీశ్వర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు నల్ల సంజీవరెడ్డి, కృష్ణా ముదిరాజ్, వెంకటేష్ నాయక్, రామేశ్వరమ్మ, వెంకటేష్ ముదిరాజ్, వినోద్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి

**కలెక్టర్ గౌతం పోత్రుకు పిఆర్‌టియు వినతి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 08 (జనంసాక్షి) :** పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోత్రు ను బుధవారం పిఆర్ టియు టిఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ టి యు నాయకులు మాట్లాడుతూ.. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసి, అనుకూల వాతావరణం కల్పిస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి తిరుగు ప్రయాణం కు, బస్సులు ఏర్పాటు చేయాలని, పోస్టల్ ఓటు వినియోగించుకోవడానికి 10వ తేది వరకు అవకాశం కల్పించామని, పోస్టల్ ఓట్ల ప్రతి ఉద్యోగి వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు అన్నారు. ఓటు హక్కును ఉపాధ్యాయులందరు వినియోగించుకోవాలని పిఆర్ టియు, టి ఎస్ మేడ్చల్ జిల్లా శాఖ పక్షాన కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా పిఆర్ టియు అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# నేడు ఎనర్జీ మిషన్ మెషినరీస్ ఐపీఓ ప్రారంభం

**ఖైరతాబాద్, మే 08 (జనం సాక్షి) :** వివిధ శ్రేణి షీట్ మెటల్ యంత్రాల రూపకల్పన, తయారీలో ప్రము ఖ సంస్థ ఐన ఎనర్జీ మిషన్ మెషినరీస్(ఇండియా) లిమిటెడ్ తన ఎస్ఎంఇ పబ్లిక్ ఇష్యూ నుండి రూ. 41.15 కోట్ల వరకు సేకరించాలని యోచిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుద ల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మా ట్లాడుతూ.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ ఎ మర్జ్ ప్లాట్ఫామ్లో పబ్లిక్ ఇష్యూను ప్రారంభించ డానికి కంపెనీ ఆమోదం పొందిందన్నారు. పబ్లిక్ ఇష్యూ మే 9న ప్రారంభమై మే 13న ముగుస్తుం దని తెలిపారు. దీని ద్వారా వచ్చిన మొత్తాన్ని గుజరాత్ లోని సనంద్ లో ప్రస్తుతం ఉన్న తయారీ యూనిట్ లో సివిల్ కన్ స్ట్రక్షన్ పనులు, కొత్త ప్లాంట్అండ్ మెషినరీలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికలకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సా ధారణ కార్పొరేట్ అవసరాలకు నిధులు సమకూ ర్చడానికి ఉపయోగించ బడుతుందన్నారు. ఈ ఇష్యూకు లీడ్ మేనేజర్ గా హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వ్యవహరిస్తోందని తెలిపారు.



# బీసీలను ఏకతాటిపై నడిపించిన నాయకుడు కాసాని

### బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి : నీరటి తన్విరాజ్



**శంషాబాద్, మే8 (జనంసాక్షి) :** బీసీ నాయకులను ఏకతాటిపై నడిపించిన నాయకుడు బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పిటిసి నిరటి తన్విరాజు ముదిరాజ్ కోరారు. శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలను చుట్టేస్తూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ, దళిత బంధు, బీసీ బందు, మైనారిటీ బందు, కెసిఆర్ కిట్టు, మహిళలకు డ్వాక్రా రుణాలు, ఇలాంటివి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాయన్నారు. శంషాద్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ప్రారంభించాము పూర్తి కూడా చేసాము అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు పూర్తయిన గ్రామాల్లో సాగునీరుకు తాగునీరుకు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ప్రజలు తమ తప్పును సరిదిద్దుకునే అవకాశం ఎంపీ ఎన్నికలలో మనందరికీ వచ్చిందన్నారు. ఈసారి ఎంపీ ఎన్నికలలో బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వరుని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. తప్పును సరిదిద్దుకునే అవకాశం వచ్చిందన్నారు. ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బలపరచాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ఎంపీటీసీ యాదగిరి, శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానించిన ఈటల

### బిజెపి అభ్యర్థి ఈటలను ఓడిస్తాం కాంగ్రెస్‌ను గెలిపిస్తాం : శేరి సతీష్‌రెడ్డి



**కూకట్ పల్లి మే 08(జనంసాక్షి):** మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చావా..? ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు, నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు, కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా రాజేందర్ కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు. నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది రాజేందర్ అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ..ఈటలకు పదవి, పరపతి తప్ప..తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు, మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు గాడిద గుడ్డు తప్ప మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



**మర్పల్లి మే 08 (జనంసాక్షి)** ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మర్పల్లి మండలం లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బుధవారం వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. మండల పరిధిలోని మర్పల్లి, పట్లూర్, సిరిపురం, పంచలింగాల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పోలింగ్ సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట మోమిన్ పేట సిఐ ఆంజనేయులు, మర్పల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

### లంబాడీల ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిరావత్ శ్రీనివాస్



**కాప్రా(జనంసాక్షి) :** మల్కాజిగిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అంటున్న మారుతీ నగర్ కాలనీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకుడు, లంబాడీల ఐక్య వేదిక మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దిరావత్ శ్రీనివాస్ అన్నారు. బూత్ స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తుందన్నారు, కాంగ్రెస్ను గెలిపించి తప్పు చేశామని ప్రజలు తమకు విన్నవించు కుంటున్నారన్నారు, రాగిడి లక్ష్మారెడ్డికి తమ వంతు మద్దతు తెలియజేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎల్ఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



పెదమంగళారంలో గడప గడపకూ ప్రచారం నిర్వహిస్తున్న సొసైటీ చైర్మన్ మందడి చంద్రారెడ్డి మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అనంతరెడ్డ మందడిరాఘవరెడ్డి తదితరులు

మొయినాబాద్ (జనంసాక్షి)

# మన్నె శ్రీనివాస్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ మే08(జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి,కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ స్పోర్ట్స్ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రం గా తీర్చి దిద్దారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ కష్టాలు మొదలయ్యాయి.రైతులకు కరెంటు నీరు లేక పంటలు ఎండుతున్నాయి.పదేళ్ల కాలంలో కేసీఆర్ కష్టపడి నిర్మించిన తెలంగాణ 5 నెలల్లో ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ ని ఓడించాలి సూచించారు. తెలంగాణ ప్రజల పక్షాన పార్లమెంట్ లో కొట్లాడటానికి కారుగుర్తు ను గెలిపించాలి. అమలు కానీ హామీలు గ్యారంటీ కార్డు లు చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ ఇచ్చిన పథకాలను ఇవ్వడానికి చేతనవ్వటం లేదు. అందుకే కేసీఆర్ బలపరిచిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డినీ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్కాజిగిరిలో బిజెపి భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

**కూకట్పల్లి, మే 8 (జనంసాక్షి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల్లో భాగంగా





నిర్వహించిన బుధవారం ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఫిరోజ్ గూడ లోని అన్ని కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వర్ రావు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని చోట్ల ఈటల రాజేందర్ కి ప్రజల నుండి చాలా మంచి మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రజల స్పందన చూసి ఓర్వలేకనే ఈటల రాజేందర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని అన్నారు. బ్యాలెట్ పేపర్ లో క్రమసంఖ్య 02 కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీం 8 ట్రస్ట్ ఫతేనగర్ వారి ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడ శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల గెలుపు ఖాయం : చైర్మన్ చంద్రారెడ్డి



**కీసర, మే 08 (జనంసాక్షి) :** ఈటల రాజేందర్ సమక్షంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిజెపిలో భారీగా చేరారు. వీరికి ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ, మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం అని అన్నారు. బిజెపిలో చేరిన వారిలో అన్నంరాజు రజక సేవా సంఘం అధ్యక్షుడు.అన్నంరాజు మహేష్, ప్రధాన కార్యదర్శి.అన్నంరాజు రవికుమార్ కోశాధికారి అన్నంరాజు గణేష్ సభ్యులు అన్నంరాజు రాములు, నర్సింహ, వెంకటేష్, హరిబాబు, కృష్ణ, సునీల్, శ్యామ్, రఘు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అక్కల సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి

### రాజేంద్రనగర్ రోడ్ షోలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్, మే8 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం సాయంత్రం ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. రాజేంద్రనగర్ మణికొండ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన రోడ్ షోలో వేలాదిమంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయాన్ని అందుకోబోతుందని, చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లో రెండు లక్షల ఓట్ల మెజారిటీతో తాను విజయం సాధించబోతున్నానని ఆయన అన్నారు. దేశ ప్రజలందరి ఆకాంక్షను నెరవేర్చడంలో సంక్షేమం అందించడంలో నరేంద్ర మోడీ విజయం సాధించారని అందుకనే ఆయనను మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు యావద్ దేశం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ మతతత్వ పార్టీ అని ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి 4 లక్షల ముఖ్యమైనటు వంటి ఓట్లు తన వెంట ఉన్నాయని చెప్పుకుంటూ కొన్ని వర్గాల ప్రజలను కించపరుస్తూ ఉన్నారని ఆయన ఆరోపించారు. కబ్జా కోరైనటువంటి రంజిత్ రెడ్డిని చేవెళ్ల ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. రోడ్ షోలో రంగారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ యాదవ్, రాజేంద్రనగర్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, మణికొండ భాజపా అధ్యక్షుడు సి. బీరప్ప పాల్గొన్నారు.

## పట్నం గెలుపు కోసం..
## అలిపిరి నుంచి తిరుమలకు పాదయాత్ర



**కీసర, మే 08 (జనంసాక్షి) :** మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని అలిపిరి నుంచి పాదయాత్రగా తిరుమల ఏడుకొండల స్వామి వారి దర్శనం చేసుకున్నారు కీసర మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ శర్మ. ఆయన వెంట కీసర కాంగ్రెస్ యూత్ నాయకులు బెలిదే సాయినాథ్ గుప్త, రాంశెట్టి శ్రీకాంత్, చిలుక శ్రీకాంత్ ఉన్నారు.

# సికింద్రాబాద్ గడ్డా.. కాంగ్రెస్ అడ్డా..

- సికింద్రాబాద్‌లో ఎగరబోయేది కాంగ్రెస్ జెండాయే..
- జీహెచ్ఎంసీ డిప్యూటీ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి)**
సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో బుధవారం సాయంత్రం సీతాఫల్‌మండి, బౌద్ధ నగర్ డివిజన్లలో ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌తో కలిసి జీహెచ్ఎంసీ డిప్యూటీ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు పాదయాత్ర చేశారు. మహా పాదయాత్రలో పాల్గొని హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తుందని, కేంద్రంలో మార్పు వచ్చి యావత్ దేశం అభివృద్ధి పథంలో





దూసుకెళ్లాలంటే అది కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకే అండగా నిలిచి, దేశ అభివృద్ధికి, సికింద్రాబాద్ ప్రగతిలో తమ ఓటు ద్వారా కీలక పాత్ర పోషించి అభివృద్ధిలో భాగస్వామ్యం అవాలని ఓటరు మహాశయులను విన్నవించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆదేం సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు : రాజస్థాన్ సీఎం

**రాజేంద్రనగర్, 8 మే (జనంసాక్షి) :** ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని సెలబ్రిటీ కన్వెన్షన్, గగన్ పహాడ్ లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసి సమ్మేళన్' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజస్థాన్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలతో ఇవాళ దేశం సుభిక్షంగా ఉందని సీఎం భజన్ లాల్ శర్మ చెప్పారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.




**హైదరాబాద్ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు.. కొండా**

హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 'ప్రవాసి సమ్మేళన్'లో మాట్లాడుతూ తన గెలుపు కోసం తరలి వచ్చిన రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు, చీఫ్ విప్ నారాయణ్ లాల్ పంచారియా, రాజస్థాన్ లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహ్, చేవెళ్ల పార్లమెంట్‌కు చెందిన బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిలుకూరులో కొండా సంగీత రెడ్డి ఎన్నికల ప్రచారం

**చేవెళ్ల, 8 మే (జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి ప్రచారాన్ని ఉరకలెత్తిస్తున్నారు. బుధవారం ఉదయం ఆమె చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలుపెట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని కలుస్తూ మే 13న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండు లక్షల భారీ మెజారిటీతో పార్లమెంట్ లో అడుగుపెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అటు నరేంద్ర మోడీ ఇటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇద్దరు కూడా ప్రజా నాయకులని, స్వార్థంతో అవినీతి రహిత పాలన అందిస్తారని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను చేవెళ్లలో విజయవంతంగా అమలు చేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం అనివార్యమని సంగీతా రెడ్డి చెప్పారు. ఈ ప్రచారంలో చేవెళ్ల బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

### మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్



**కీసర, మే 08 (జనంసాక్షి) :** మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్ ఓటర్లను కోరారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కావున అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మణికొండలో భారాస విస్తృత ప్రచారం

**రాజేంద్రనగర్,మే8(జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ భారాస పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మణికొండ మున్సిపాలిటీలో భారాస శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత 10 ఏళ్లలో భారాస సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజలు మర్చిపోలేరని, తిరిగి పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కరపత్రాలు పంచుతూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కె రమకృష్ణారెడ్డి, మున్సిపాలిటీ భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధన్రాజ్, నాయకులు అండే లక్ష్మణ్, ఏర్పుల కుమార్, కౌన్సిలర్ వసంత్ చౌహన్, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు.

## చేవెళ్లలో భారాస గెలుపు ఖాయం...

**రాజేంద్రనగర్, మే8(జనం సాక్షి)**



గత 10 ఏళ్లలో భారాస సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి పొందారని, మరోసారి చేవెళ్ల పార్లమెంటులో భారాస జెండా ఎగురవేయడం ఖాయమని రాజేంద్రనగర్ డివిజన్ భారత అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎర్రకుంట గ్రామంలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి వివరిస్తూ చేవెళ్ల పార్లమెట్ లో పూర్తిస్థాయి అభివృద్ధి భారాస తో నే సాధ్యమని, అభివృద్ధి కై కారు గుర్తుకే ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్ల నరేందర్, సయ్యద్ ముజమిల్ అహ్మద్, నరేష్, కావలి గూడం గిరిబాబు శ్రీవర్ధనరెడ్డి, , సుజాత ,జాబిన్ ,సత్య, శివకృష్ణ ,శ్రీనివాస్, సందీప్ రెడ్డి, సాయికిరణ్, , అశ్వక్ , నరేష్, చందు, రామ్ ప్రకాష్ గౌడ్, అకిరా నందన్ శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, ఆనంద్ గౌడ్, రంజన్ తపోజిల్, తనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

• వివిధ ప్రాంతాల్లో జోరుగా ప్రచారం.. • భారీగా మద్దతు ప్రకటిస్తున్న స్థానిక ప్రజలు



**మర్పల్లి, మే 08 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాముల యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మర్పల్లి మండల కేంద్రంలో రంజిత్ రెడ్డికి మద్దతు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, కాంగ్రెస్ నాయకులు గణేష్, రాచన్న, , శివ, మధుకర్ రెడ్డి, చంద్రయ్య, మహిపాల్ రెడ్డి, సర్వేశ్, వినోద్, జబ్బార్, సత్తార్, మాలిక్ , మల్లేష్ యాదవ్, తులసి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



**మహేశ్వరం :** చేవెళ్ల పార్లమెంట్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీలో గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్ మహేశ్వరం నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ కులాల ఇంచార్జ్ వజ్రూ రవీంద్రచారి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగారు. డిసిసి జనరల్ సెక్రెటరీ భవనం పద్మా రెడ్డి, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు కాట్నే పద్మశ్రీ,గండికోట అంజయ్య, ఆల శ్రీనివాస్,పల్లె ప్రభు గౌడ్, కుమార్ సత్యనారాయణ గౌడ్, పాండు, తదితరులు పాల్గొన్నారు



చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డిపిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గల బడంపేట మున్సిపల్ పరిధిలోని 9వ డివిజన్ రామిడి చంద్ర రెడ్డి కాలనీ, వెంకటాద్రి నివాస్, వెంకటాద్రి కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు సాధనకై ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

## పలు గ్రామాల్లో ముమ్మరం ప్రచారం



**చేవెళ్ల :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజి సర్పంచ్ బండారి శైలజ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు సమతా రెడ్డి, సరిత రెడ్డి మిత్రపక్షాల నాయకులు కొజ్జంకి రామస్వామి దేవుని ఎర్రవల్లి, గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, అల్లి దేవేందర్, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచులు తిప్పని రామ్ రెడ్డి, అరుంధ సాయి రెడ్డి, భీమయ్య పాల్గొన్నారు.



## రంజిత్ రెడ్డిని కూడా ఆశీర్వదించండి : స్పీకర్

**వికారాబాద్ రూరల్ :** అసెంబ్లీ ఎన్నికల్లో తనను దీవించి ఆశీర్వదించినట్టుగా లోక్‌సభ ఎన్నికల్లో గడ్డం రంజిత్ రెడ్డిని కూడా దీవించి ఆశీర్వదించాలని వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ మండలం మైలార్‌దేవరంపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఆర్‌తోనే సాధ్యం



**మోమిన్‌పేట :** చేవెళ్ల పార్లమెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డితోనే సాధ్యమని వికారాబాద్ నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ రంజిత్ రెడ్డి సోదరుడు గడ్డం భరత్ రెడ్డిలు పేర్కొన్నారు మోమిన్ పేట మండలం మురంగపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## ఉప్పర్‌పల్లిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**రాజేంద్రనగర్ :** చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని రాజేంద్రనగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డి కే సాధ్యమని రాజేంద్రనగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్‌పల్లి యాదవరెడ్డి గాంధీ నగర్ శాంతి నగర్‌లో ఓటర్ స్లిప్‌లు గడపగడపకు నేరుగా ఓటర్లతో మమేకం అవుతూ బ్యాలెట్ నమూనా చూపుతూ క్రమ సంఖ్యా నంబర్ 3 చేతి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, డివిజన్ కో ఆర్డినేటర్ పలుగుచెరువు మహేష్, సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్, మహేందర్, విశాల్, అరుణ్ బాబు మహేష్, సురేష్, రాజ్ కుమార్, కిరణ్ సాయి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి



**రాజేంద్రనగర్ :** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గండిపేట మండల కీలక నాయకుల సమావేశం బుధవారం కోకాపేటలో పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఓటర్‌ను కలిసి పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషి , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ , ఓం ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, విజయబాబు, దుర్గేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, నరేశ్ , మైలారం శ్రీనివాస్, ప్రవల్లిక కిరణ్, కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

# రాగిడి గెలుపుకు కదం కదం తొక్కుతూ..



**కాప్రా, మే 8 (జనంసాక్షి) :** మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ, ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల నుసారం, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ 93వ పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు, భగవాన్ కాలనీలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి సానుకూల స్పందన లభించింది అన్నారు. రా – రాజకీయ క్రీడలో.. గి – గిరిగీసి బరిలో.. డి – డి అంటే డి అంటూ.. గెలుపే లక్ష్యంగా.. రాగిడి గెలుపుకు కదం కదం తొక్కుతూ.. పదం పదం పాడుతూ.. ముందుకు సాగుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, శ్రీనివాస్ నాయక్, మహేందర్, సుధాకర్, మహేందర్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ఎల్ఆర్ గెలుపు ఖాయం..**

మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ టిఆర్ఎస్ యువనాయకుడు గోగికర్ శివకుమార్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ ఓల్డ్ కాప్రా బంజారా కాలనీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో కొప్పుల కుమార్, కృష్ణ గౌడ్, సరిత, పిల్లి సాయిరాం, యాదయ్య యాదవ్, లక్ష్మణ్ యాదవ్, పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల నుంచి బిఆర్ఎస్ పార్టీకి సానుకూల స్పందన లభిస్తుందన్నారు, ఆర్ ఎల్ ఆర్ గెలుపు ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు అని టిఆర్ఎస్ యువనాయకుడు గోగికర్ శివకుమార్ అన్నారు.



## నంది వనపర్తిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**ఇబ్రహీంపట్నం (జనంసాక్షి) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి కోడలు స్నేహారెడ్డి గ్రామంలో ఇంటిటీ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈనెల 13వ తారీఖున జరిగే ఎన్నికలలో చేయి గుర్తుపై ఓటు వేసి కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్, యాచారం మండల పార్టీ అధ్యక్షులు మాస్కు నర్సింహా, గ్రామ శాఖ అధ్యక్షులు నేర్రే శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కొంగరి యాదగిరి, నాయకులు జోగిరెడ్డి, మల్లా రెడ్డి , వెంకట్ రెడ్డి, నేర్రే బాషా, షాహిద్, సాజిద్, పంది సుధాకర్, కొంగరి లింగం,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి భారీగా వలసలు




**మహేశ్వరం, మే 8 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నా కొద్దీ... బీజేపీలో భారీగా చేరుతున్నారు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు. కేంద్రంలో బలమైన నాయకత్వం, ప్రధాని నరేంద్ర మోడీజీ పాలనాధక్షత చూసి దేశంలో అన్ని వర్గాల ప్రజలు కమలం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు అన్నారు. బుధవారం కందుకూరు మండలం నేదునూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో కందుకూరు మండలం నాయకులు మంద పాండు, బాలరాజు, రవీందర్, వెంకటేష్, వెంకటరెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, శ్రీశైలం, మైసమ్మ, కొత్తగా పార్టీలో రవీందర్ గౌడ్, శివరాజ్ గౌడ్, రవీందర్, శ్రీశైలం, అంజిరెడ్డి సహా పలువురు బీజేపీ కండువాలు కప్పుకున్నారు.

## రాఘవ రెడ్డికి కేటీఆర్ విషెస్



**కాప్రా, మే 8 (జనంసాక్షి) :** చక్రిపురం కాలనీ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు మొగిలి రాఘవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా మొగలి రావు గారి రెడ్డి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నా రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సార అనిల్, బుచ్చన్న గారి శ్రీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి..



**కొడంగల్ మే08(జనం సాక్షి) :** కొడంగల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పట్లోళ్ల బస్వంత్ రెడ్డి,పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి పట్లోళ్ల సుదర్శన్ రెడ్డి,పట్లోళ్ల మదన సింహారెడ్డి, కే.శంకరప్ప, డి.పకీరప్ప సమక్షంలో తిరుపతి రెడ్డి, ముద్దప్ప దెష్ ముఖ్ నందారం ప్రశాంత్, ఆధ్వర్యంలో కొడంగల్ మండలం నాగారం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి తిరుపతిరెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వంశీచందర్ రెడ్డిని కొడంగల్ నియోజకవర్గం తరపు నుండి 50 వేల మెజార్టీ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో తిరుపతి రెడ్డి నందారం ప్రశాంత్, మదన సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం (జనంసాక్షి) :** గతరాత్రి అకాల వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆరుట్ల చెన్నారెడ్డి గూడ బండలేముర్ గ్రామాల్లోని రైతుల పొలాల వద్దకు వెళ్లి వడగండ్ల వానతో ధ్వంసం అయిన ఆరుట్ల గ్రామానికి చెందిన రైతులు లచ్చగారి శేఖర్ రెడ్డి చిందం అడివయ్య చిందం శంకరయ్య చిందం వెంకటయ్య దండు జైపాల్ రెడ్డి భగవంత్ రెడ్డి దండు జగాల్ రెడ్డి చింతపల్లి కృష్ణారెడ్డి పుణ్యమూర్తి మల్లయ్య మెండు వెంకట్ రెడ్డి మైపాల్ రెడ్డి కొట్టాముల మల్లయ్య కావలి మారయ్య దాసరమోని శంకరయ్య గంట కరుణాకర్ రెడ్డి గంట నర్సిరెడ్డిలకు చెందిన బొప్పాయి మామిడి వరి ఇతర కూరగాయల పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో అతివృష్టికి అనావృష్టికి నష్టపోయింది రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ఆదుకునే పాపాన పోలేదని అన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రకృతి విపత్తులలో నష్టపోయిన రైతులకు న్యాయం చేసిందని ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, ఎడమ నరేందర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు వెదిరే హన్మంత్ రెడ్డి, జెనిగ వెంకటేష్, చీమల జంగయ్య యాదవ్, ఆరుట్ల గ్రామ అధ్యక్షుడు రావుల భాషయ్య, అనంగళ్ల యాదయ్య, కావలి బుగ్గరాములు, ముచ్చర్ల వెంకటేష్ ,గుడిమల్ల చంద్రయ్య, మారగొని మాసయ్య గౌడ్, సురేష్, సాతిరి ఎల్లేశ్, రాజు, ఎన్నిధుల సురేష్, మాదగోని జంగయ్య గౌడ్, వెదిరే రమణారెడ్డి, దండు హన్మంత్ రెడ్డి, వస్పరి కుమార్, తదితరులు పాల్గొన్నారు

## శబరిమలలో భక్తులందరికీ అన్నివిధాలా సదుపాయాలు అందించాలి



**కూకట్పల్లి మే08 (జనంసాక్షి):** శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80,000 మందిని పరిమితం చేసిన ట్రావెన్కోర్ దేవ్స్వామ్ బోర్డు (TDB)చర్యపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం బోర్డు చర్య తుగ్లక్ పరిష్కారమని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు ఆరోపించారు. కొన్ని సంవత్సరాల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో శబరిమల వర్చువల్ క్యూ వ్యవస్థ ప్రారంభమైంది. పెద్దగా సమస్యలు లేకుండా ముందుకు పోయిన వర్చువల్ క్యూ రెండు సంవత్సరాల క్రితం పోలీసుల నుండి ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలోకి తీసుకుంది అప్పటినుండి సమస్యలు ప్రారంభమయ్యాయి. పోలీసులతో ఈగో సమస్య తీవ్రమైంది. అందువల్ల గత శబరిమల సీజన్లో తీర్థయాత్ర దర్శనం కోసం 12 గంటల నుండి 18 గంటల వరకు భక్తులు క్యూ లైన్లలోనే వేచి ఉండడం జరిగింది, గత సంవత్సర కాలం పాటు భక్తులు వచ్చిన సీజన్లో కూడా ఇంతకంటే ఎక్కువ సమయం దర్శనం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు.

స్పాట్ బుక్కింగ్ నిలిపివేయబడటానికి అదనంగా ఆన్లైన్ బుకింగ్ మండల కాలం ప్రారంభమయ్యే ముందు మూడు నెలల్లోపు ప్రారంభం కాబోతుంది. తిరుమల తిరుపతి నమూనా అమలు గురించి దేవాదాయ శాఖ బోర్డు చెబుతోంది. తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయి. క్యూ లో నిలబడిన భక్తులకు ఆహారం అందుతుంది. ఇక్కడ నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదు. ఆన్లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే దర్శనం అనుమతించడానికి బోర్డు తొలగింపు అక్షరాభ్యాసం లేని భక్తులను విచారిస్తుంది. అలాగే, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తెలుగు మొదలైన రాష్ట్రాల నుండి భక్తులకు కొత్త నియంత్రణ తెలియకుండా వలయును. ఈ సందర్భంలో గురువులతోపాటు వివిధ అయ్యప్ప భక్తసంస్థలు సంబంధిత వ్యక్తులకు సమావేశం ఏర్పాటు చేశారు. మరింత భక్తులకు వచ్చే ఇతర రాష్ట్రాలలో ఇలాంటి యోగాన్ని పిలవాలి. నిర్ణయాలు ఇదే రాష్ట్రాలలో ప్రచురించబడాలి. అల్లాత పక్షం శబరిమల దర్శనం నుండి తీర్థటకరే అకటుం. నిర్ణయం పునపరిశోధించకపోతే సేవ శబరిమల క్యాంపెయిన్ పునఃప్రారంభించబడుతుందని రద్దీని నియంత్రించడానికి శాస్త్రీయ అధ్యయనం అవసరమని ABAP నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్పదాస్ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**కొడంగల్ మే08(జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం ధర్మాపూర్ గ్రామములో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలంటే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు.ఆగష్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాపి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని తెలిపారు.కార్యక్రమములో వి.నారాయణ రెడ్డి, పెద్ద శరణ రెడ్డి, ఎల్లారెడ్డి,వి.రాం రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, బోయ లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి లక్మారెడ్డిని గెలిపించాలి

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ మే 8 (జనంసాక్షి) :** మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి కి మద్దతుగా బుధవారం చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేసుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు అందుబాటులో ఉండే రాగిడి లక్మారెడ్డి ని గెలిపించాలని కోరారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలకు దాదాపు మంచినీరు, డ్రైనేజీ,రోడ్లు వేయించడం జరిగింది అని తెలిపారు. మరింత అభివృద్ధి కావాలి అంటే గత ఎన్నికల్లో నన్ను ఎలా అయితే గెలిపించారో ఇప్పుడు కూడా జరగబోయే మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్మారెడ్డి ని భారీ గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి , చంపపేట్ డివిజన్ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు చీర శ్రీనివాస్,,సదానంద్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సునీతమ్మ గెలుపు.. మార్పునకు మలుపు

## కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ దమ్మాయిగూడలో ఇంటింటి ప్రచారం

**కీసర, మే08 (జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయం ద్వారా, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశంలో మార్పు సాధ్యమని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే కేంద్రంలో సైతం అయిదు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా యువ, నారి, రైతు, శ్రామిక, సామాజిక న్యాయం పేరుతో ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని చెప్పారు. అన్ని



వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ పట్టణ అధ్యక్షుడు ముప్పా రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీలత రామారావు, పాండాల యాదగిరి గౌడ్, ఈగ శ్వేత రాజు ముదిరాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, 8వ వార్డు ఇంచార్జ్ మెరుగు సునీత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం నవీన్ గౌడ్ తదితరులు మున్సిపల్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మణిగౌడ్, వందన, సహజ, మేఘన, పూజిత, పావని, రజిత, నందిని, సంతోషి స్వప్న, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.









## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**కాప్రా, మే 8 (జనంసాక్షి) :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు పెద్ది నాగరాజ్ గుప్తా అన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిరంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమంతో పాటు మరెన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల పేద వృద్ధురాలు మాలే వరమ్మకు అందజేసే రూ: 1,000 పింఛన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులుచెన్న చక్రపాణి గుప్త, నంగునూరి అశోక్ గుప్త, కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్త, చందా సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే జరిగింది



**మొయినాబాద్, మే 08(జనంసాక్షి) :** గడిచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికి అందాయని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి అన్నారు బుధవారంమండల పరిధిలోని బీ ఆర్ఎస్ నాయకులు బాకారం, ఎన్కెపల్లి, జీవన్‌రీడ, అజీజ్నగర్, ముర్తుజాగూడ ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ కేసిఆర్ ప్రభుత్వంలోనే అర్హులందరికి ఫించన్లు, గ్రామాల అభివృద్ధి జరిగిందని ప్రజలకు వివరిస్తు కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ను గెలిపించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జీవంతు, రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, సుధాకర్యాదవ్, నర్సింహ్మాగౌడ్, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు రాహుఫ్, డప్పు రాజు, దారెడ్డి వెంకట్రెడ్డి, పరమేష్, కుమ్మరి రాము, రాంచందర్, ఎత్ మార్పల్లి ప్రవీణ్ రెడ్డి, ముర్తుజగూడలో రామగల్ల వీరయ్య, ఎండి మతీన్, బాబుయాదవ్, వినోద్, మాణిక్యం, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరు కలిసి పని చేసుకుందాం

**మొయినాబాద్,08(జనం సాక్షి) :** భవన నిర్మాణ కార్మికులు ఐక్యమత్యంగా ఉండి ఆర్థికంగా అభివృద్ధి చెందుదామని సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బొ్ౖరా శంకర్, ప్రధాన కార్యదర్శి రవిసాగర్ లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వీరన్నపేట్ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు నాలుగు సంవత్సరాలుగా సెంట్రింగ్ యూనియన్లో అనేక సమస్యలతో ఎదురవుతుండడం వాటి పరిష్కారం కోసం యూనియన్ అన్ని చర్యలు తీసుకునేందుకు ఈ



సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బొ్ౖరా శంకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పని చేస్తున్న సెంట్రింగ్, భవన నిర్మాణ కార్మికులు ఎలాంటి సమస్యలకు లోనుకాకూడదని తెలిపారు. సెంట్రింగ్ యూనియన్లో ఉన్న సభ్యులందరు ఎలాంటి సమస్యలు ఉన్నా సంఘం దృష్టికి తీసుకురావాలన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారందరికి ఐడీ కార్డులు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బొ్ౖరా శంకర్ తో పాటు ప్రధాన కార్యదర్శి రవి సాగర్, గౌరవ అధ్యక్షులు దర్శన్సాగర్, కోశాధికారి మౌనకర్ సాగర్, బాలుసాగర్, ఉపాధ్యక్షులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.